క్లుప్తంగా

హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్‌కు సత్కారం

మాడుగుల రూరల్: రాష్ట్ర హౌసింగ్ బోర్డు చైర్మన్‌గా నియమితులైన బత్తుల తాతయ్యబాబును కె.జె.పురం ఎంపీటీసీ సభ్యుడు భీశెట్టి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో బుధవారం సన్మానించారు. వడ్డాదిలో ఆయన స్వగ్రామంలో కలిసి అభినందన తెలిపారు.కార్యక్రమంలో దేశం నాయకులు జోగినాయుడు తదితరులు పాల్గొన్నారు.

వీఎస్సార్ ట్రస్టు నిర్వాహకుడు సత్యారావుకు అవార్డు

బుచ్చెయ్యపేట : పొట్టిదొరపాలేనికి చెందిన వీఎస్సార్ సేవా సంస్థ నిర్వాహకుడు వడ్డి సత్యారావుకు స్ఫూర్తి సంస్థ మహాత్మాగాంధీ ఇంటర్నేషనల్ అవార్డును అందించింది. గ్రామీణ ప్రాంతంలో వీఎస్సార్ సంస్థ నిరుపేదలకు, అనాథలకు, అనాథ ఆశ్రమాల్లో ఉన్న వారికి నిత్యావసర వస్తువులు, భోజనాలు అందించి ఆదుకుంటుంది. బిచ్చగాళ్లు, మతిస్థిమితం లేని అభాగ్యులకు భోజనం, ఇతర వసతులు కల్పించడమే కాక నిరు పేదల కోసం వైద్య శిబిరాలు ఏర్పాటు చేస్తున్నారు. సేవే పరమావధిగా కృషి చేస్తున్న ట్రస్టు నిర్వాహకుడు సత్యారావును గాంధీ జయంతి సందర్భంగా హైదరాబాద్‌కు చెందిన స్ఫూర్తి సంస్థ వారు అవార్డుతో సత్కరించారు.

స్టీల్‌ప్లాంట్‌ను కాపాడండి..

గొలుగొండ: విశాఖలో ఉన్న స్టీల్‌ప్లాంట్‌ను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా సీపీఐ సహాయ కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు అన్నారు. గొలుగొండలో ఉన్న గాంధీజీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పించి నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రంలో పరిశ్రమలు ప్రైవేట్‌కరణ జరిగితే దేశ ప్రజలకు నష్టం జరుగుతుందని తెలిపారు. దేశంలో పెరుగుతున్న నిత్యావసర సరుకుల ధరలు వల్ల సామాన్య ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలు వలన పేదలకు నష్టం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో సీపీఐ విభాగం నాయకులు రాధాకృష్ణ, గిరిజన విభాగం నాయకులు కూడా రామకృష్ణ, రాంబాబు, సత్యనారాయణ, సత్తిబాబు పాల్గొన్నారు.

అగ్ని ప్రమాదంలో పశువులపాక దగ్ధం

చోడవరం రూరల్ : వెంకన్నపాలెం గ్రామంలో బుధవారం సాయంత్రం చోటు చేసుకున్న అగ్ని ప్రమాదంలో పశువుల పాక దగ్ధం అయ్యింది. గ్రామానికి చెందిన మొల్లి శ్రీనివాస్ కుమారుడు సాయికి చెందిన పశువుల పాకకు నిప్పంటుకుంది. ప్రమాదంలో పశువులను రక్షించగలిగారు. సకాలంలో బాధితులు తేరుకోవడం, చోడవరం అగ్నిమాపక సిబ్బంది సంఘటనాస్థలికి చేరుకోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం వాటిల్లలేదు. సర్పంచ్ మొల్లి ఈశ్వరరావు, ఎంపీటీసీ రమణ, సియ్యాద్రి జగదీష్ సంఘటన స్థలిని పరిశీలించి బాధితులను పరామర్శించారు.

ఘనంగా గాంధీ, శాస్త్రిల జయంతి

చోడవరం రూరల్: స్థానిక ప్రేమసమాజం భవనంలో ఆర్క్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మహాత్మాగాంధీ, మాజీ ప్రధాని లాల్ బహదూర్ శాస్త్రిల జమిలి జయంతిని ఘనంగా నిర్వహించారు. సమాజం ఆవరణలోని గాంధీ విగ్రహానికి, శాస్త్రి చిత్రపటాలకు పుష్పమాల అలంకరించి ఘనంగా నివాళులర్పించారు. జై జవాన్-జై కిసాన్ నినాదంతో దేశానికి దశ దిశ నిర్దేశించిన గొప్ప శాస్త్రి అని, స్వాతంత్ర్యంలో బాపూజీ సేవలను వక్తలు కొనియాడారు. కార్యక్రమంలో ఆశ్రమంలో వృద్ధులు, పిల్లలకు స్వీట్లు పంచిపెట్టారు. ఆర్క్ ప్రసాద్, సమాజం అధ్యక్షుడు పూసర్ల రామారావు, ప్రసాదరాజు, సాకేత్ ఫౌండేషన్ ప్రకాష్, తెలుగు పండిట్ కొండలరావు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి గ్రామసభలు

మాడుగుల : ప్రభుత్వం గ్రామ సమస్యల పరిష్కారానికి గాంధీ జయంతి సందర్భంగా బుధవారం గ్రామ సభలు నిర్వహించడం జరిగిందని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. బుధవారం పాల కేంద్రం వద్ద సర్పంచ్ కళావతి, ఉపసర్పంచ్ వరహాలు మాజీ ఉప సర్పంచ్ శ్రీనాదు శ్రీనివాసరావు, పంచాయితీ కార్యదర్శి నాయుడు ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గ్రామ సభలో ఆయన మాట్లాడారు. ఈ సందర్భంగా ఆరుగురు గ్రీన్ అంబాసిడర్లను శాలువా కప్పి సత్కరించారు. వారికి ఉచితంగా బియ్యం, స్వీట్స్‌లను శ్రీనాదు శ్రీనివాసరావు, పుప్పాల రమేష్ అందజేసారు. నిరుపయోగంగా ఉన్న ఆర్‌టీసీ కాంప్లెక్స్‌ను పునరుద్ధరించాలని, జవ్వాది గెడ్డలో మురుగునీటి వల్ల 200 కుటుంబాలు ఇబ్బందులు పడుతున్నాయని పలువురు సభ దృష్టికి తీసుకొచ్చారు. మాడుగులలో సెజ్ ఏర్పాటు చేయాలని, తద్వారా 8 వేల మంది యువకులకు ఉపాధి దొరుకుతుందని కోరారు.


కె.కోటపాడు ఎంపీడీవో కార్యాలయంలో గాంధీ జయంతి వేడుకల్లో సాంబశివరావు, అప్పలరాజు


కింతాడ సచివాలయంలో పారిశుధ్య సిబ్బందిని సత్కరిస్తున్న సర్పంచ్ ముత్యాలనాయుడు


కె.జె.పురంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న ప్రజా ప్రతినిధులు, నాయకులు


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న వాకర్స్ క్లబ్ సభ్యులు


డిగ్రీ కాలేజీలో గాంధీజయంతి వేడుకలు

గాంధీ మార్గం అనుసరణీయం

వాడవాడలా గాంధీ జయంతి వేడుకలు


గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న పర్యాటక మేనేజర్ అప్పలనాయుడు


బుచ్చెయ్యపేటలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు


కొండపాలెంలో గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న సర్పంచ్ బంటు లక్ష్మి


బోయిలకింతాడలో గాంధీ జయంతి వేడుకల్లో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు బాబూరావు


కింతలి వల్లాపురంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసిన సర్పంచ్ తదితరులు


మాడుగులలో గాంధీ పార్కు గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఎంపీపీ రాజారామ్ తదితరులు


దేవరాపల్లిలో మొక్కలు నాటుతున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం


దేవరాపల్లిలో చీపుర్లు చేత పట్టి చెత్త ఊడుస్తున్న ఎంపీపీ బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం


గాంధీ జయంతి కార్యక్రమంలో వాసవీక్లబ్ సభ్యులు


మాడుగుల గాంధీ పార్కులో గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేస్తున్న కొండలరావు తదితరులు


వడ్డాదిలో గాంధీ జయంతి కార్యక్రమంలో నాయకులు


మాకవరపాలెంలో నివాళులర్పిస్తున్న తహసీల్దార్ ప్రసాద్, సిబ్బంది


తామరంలో గాంధీ విగ్రహం వద్ద నివాళులు


జేబీపురం సంపద కేంద్రంలో గాంధీ చిత్రపటం వద్ద నివాళులు ఆర్పిస్తున్న సర్పంచ్ తదితరులు


ఏఎల్‌పురంలో గాంధీజీ విగ్రహానికి పూలమాలతో నివాళులు అర్పిస్తున్న దృశ్యం


చోడవరం సబ్‌జైలులో న్యాయవిజ్ఞాన సదస్సు


గాంధీ విగ్రహానికి పూలమాల వేస్తున్న చైర్‌పర్సన్ సుబ్బలక్ష్మి, ఆర్డీవో రమణ

కె.కోటపాడు : మహత్మ గాంధీజీ చూపిన మార్గం అనుసరణీయమని కె.కోటపాడు ఎంపీడీవో ఏ.ఏ. సాంబశివరావు అన్నారు. కె.కోటపాడు ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం గాంధీ జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలను వేసి నివాళులు అర్పించారు. సత్యం, అహింస ఆయుధాలుగా చేసుకుని తెల్లదొరలపై గాంధీజీ పోరాటాన్ని సాగించి స్వాతంత్ర్య సాధనలో ప్రధాన భూమికను పోషించారని అన్నారు. సూపరింటెండెంట్ అప్పలరాజు, ఏపీవో అప్పలరాజు, రవిచంద్ర, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్ పాల్గొన్నారు. కింతాడ గ్రామ సచివాలయంలో గాంధీ జయంతిని పురస్కరించుకొని సర్పంచ్ బండారు ముత్యాలనాయుడు, పంచాయతీ కార్యదర్శి అనురాధ పారిశుధ్య సిబ్బందిని దుశ్శాలువాలతో సన్మానించారు. పారిశుధ్య సిబ్బందికి నిత్యావసర సరుకులను అందించారు. కార్యక్రమంలో కన్నూరు సూర్యనారాయణ పాల్గొన్నారు. రొంగలినాయుడుపాలెంలో జరిగిన గాంధీ జయంతి కార్యక్రమంలో సర్పంచ్ పైల పైడితల్లమ్మ, పంచాయతీ కార్యదర్శి కె.భీమరాజు పాల్గొన్నారు. పారిశుధ్య సిబ్బందికి సన్మానం చేశారు. జూరెడ్డి రాము, అప్పలనాయుడు పాల్గొన్నారు.

నర్సీపట్నం : మున్సిపల్ స్టేడియంలోని గాంధీ విగ్రహం వద్ద గాంధీ జయంతిని మున్సిపల్ అధికారులు ఘనంగా నిర్వహించారు. గాంధీ విగ్రహానికి మున్సిపల్ చైర్‌పర్సన్ బోడపాటి సుబ్బలక్ష్మి, ఆర్డీవో రమణ పూలమాలలు వేసి నివాళులర్పించారు. పారిశుధ్య సిబ్బందికి దుస్తులు, సబ్బులు, నూనెలు పంపిణీ చేశారు.మున్సిపల్ కమిషనర్ జంపా సురేంద్ర పాల్గొన్నారు. వాకర్స్‌క్లబ్ గౌరవ సలహాదారులు చుక్కల రాము, బేరా చినబాబు, కామిరెడ్డి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు రంగారావు, ట్రెజరర్ అప్పారావు, జాయింట్ సెక్రటరీ పిట్ల శ్రీను గాంధీ విగ్రహం వద్ద నివాళులర్పించారు. లమ్మసింగి పర్యాటక మేనేజర్, ఎస్ఎఎస్ ఛార్టీ ఫౌండర్ సూరెడ్డి అప్పలనాయుడు, విద్యార్థులతో కలిసి గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆయుష్మాన్ వాసవీక్లబ్ సభ్యులు 20 వేల విత్తన బంతులను డీఎఫ్‌వో సునీల్ కుమార్‌కు అందజేశారు. సరస్వతి సెంటర్‌లోని గాంధీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ ఏడాది కోటి విత్తన బంతులను దేశవ్యాప్తంగా వాసవీక్లబ్‌లలో తయారు చేయించి పంపిణీ చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని వెలగా నారాయణరావు పేర్కొన్నారు. క్లబ్ అధ్యక్షుడు శిరం లక్ష్మణ్, జోన్ చైర్మన్ వెంకటకృష్ణ పాల్గొన్నారు.

మాడుగుల రూరల్ : గాంధీ జయంతి వేడుకలు బుధవారం గ్రామ గ్రామాన ఘనంగా నిర్వహించారు. కె.జె.పురం సంతబయలు ఆవరణలో గల గాంధీ విగ్రహానికి సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు జామి రమణబాబు, బి.శ్రీనివాసరావు, నాయకుడు కాళ్ల అప్పలనాయుడు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కింతలి వల్లాపురం సంతబయలులో సర్పంచ్ తాళ్లపురెడ్డి రాంబాయి, రాంబాబు, ఉప సర్పంచ్ గోవింద, పంచాయితీ కార్యదర్శి అప్పారావు తదితరులు గాంధీజీకి నివాళులు అర్పించారు. అవురువాడ, వి.జె.పురం, తదితర గ్రామాల్లో గాంధీ జయంతి జరిపారు.

బుచ్చెయ్యపేట : నేటి యువత గాంధీజీ అడుగుజాడల్లో నడుచుకోవాలని తహసీల్దార్ లక్ష్మి, ఎంపీడీవో విజయలక్ష్మి ఆకాంక్షించారు. గాంధీ జయంతి సందర్భంగా బుధవారం మండల కేంద్రంలో గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. మేజర్ పంచాయతీ వడ్డాది, తురకలపూడి, దిబ్బిడి, కందిపూడి, పీడీ పాలెం, బంగారుమెట్ట, విజయరామరాజుపేట తదితర గ్రామాల్లోనూ గాంధీ జయంతి వేడుకలు జరిపారు.

మతోన్మాద శక్తుల నుంచి కాపాడు గాంధీ..

మాడుగుల రూరల్: మండల కాంగ్రెసు పార్టీ ఆధ్వర్యంలో గాంధీ జయంతి బుధవారం మాడుగులలో నిర్వహించారు. పీసీసీ మాజీ కార్యదర్శి పడాల కొండలరావు ఆధ్వర్యంలో గాంధీ పార్కులో గల గాంధీ విగ్రహానికి నివాళులు మతోన్మాద ఫాసిస్ట్ శక్తుల నుంచి ఈ దేశాన్ని, ప్రజాస్వామ్యాన్ని కాపాడు గాంధీజీ అంటూ గాంధీజీ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. నియోజకవర్గ యూత్ కాంగ్రెసు అధ్యక్షుడు ఏసురాజు, ఎస్సీ సెల్ కన్వీనర్ బుడబండి రాజు, నాయకులు పుట్టా అమరయ్యగుప్తా, గౌరునాయుడు, అప్పారావు పాల్గొన్నారు.

మాడుగుల : దేశం కోసం తన జీవితాన్ని త్యాగం చేసిన గాంధీజీ ఆశయాల సాధన కోసం నేటి యువత కృషి చేయాలని ఎంపీపీ తాళ్లపురెడ్డి వెంకట రాజారామ్ అన్నారు. బుధవారం స్థానిక గాంధీ పార్కు వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సర్పంచ్ ఎడ్ల కళావతి, మాజీ సర్పంచ్ సూర్యారావు, ఎంపీటీసీలు విజయలక్ష్మి, మహేశ్వరి, కోఆప్షన్ మెంబరు షేక్ ఉన్నీషా, ఉపసర్పంచ్ వరహాలు, మాజీ ఉపసర్పంచ్ శ్రీనివాసరావు, గ్రంథాలయాధికారి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

రోలుగుంట : మండలంలోని కొండపాలెం గ్రామంలో ఒకటో పాలకేంద్రం సమీపంలో సొంత నిధులతో గాంధీజీ విగ్రహాన్ని ఏర్పాటు చేసిన బంటు వెంకటరమణ బుధవారం గాంధీ జయంతిని పండగలా నిర్వహించారు. సర్పంచ్ బంటు లక్ష్మితో కలసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. శాంతియుత ఉద్యమాలతో దేశానికి స్వాతంత్ర్యం తెచ్చిన మహాత్ముడిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని రమణ కోరారు. కొవ్వూరులో గాంధీజీ చిత్రపటానికి సర్పంచ్ కాంతమ్మ, వృద్ధ శరణాలయం నిర్వాహకుడు రాజారావు పూలమాలలు వేసి నివాళులర్పించారు.

దేవరాపల్లి : గాంధీజీ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని దేవరాపల్లి ఎంపీపీ చింతల బుల్లిలక్ష్మి, జెడ్పీటీసీ కర్రి సత్యం అన్నారు. దేవరాపల్లిలో బుధవారం గాంధీ జయంతి జయంతి సందర్భంగా రామాలయం వద్ద గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చెత్త నుండి సంపద తయారీ కేంద్రం ఆవరణలో మొక్కలు నాటి, ఎదురుగా ఉన్న రోడ్డులో ఎంపీపీ, జెడ్పీటీసీ చీరుపు పట్టి చెత్త ఊడ్చారు. పారిశుధ్య కార్మికులను ఘనంగా సత్కరించారు. సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, ఎంపీడీవో సువర్ణరాజు, డిప్యూటీ తహసీల్దార్ అప్పారావు, ఇంచార్జ్ ఈవోపీఆర్డి జె.అప్పారావు, ఏపీవో చంద్రకళ, సచివాలయ కార్యదర్శి రత్నం పాల్గొన్నారు.

బోయిలకింతాడలో వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు, సర్పంచ్ బూరె బాబూరావు గాంధీజీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటారు. అనంతరం జరిగిన గ్రామ సభలో సర్పంచ్ మాట్లాడుతూ వచ్చే సంవత్సరంలో ప్రతి ఒక్కరికీ ఉపాధి కల్పించేలా పనులు గుర్తిస్తున్నట్టు తెలిపారు. ఎ.కొత్తపల్లి సచివాలయంలో మహాత్ముని చిత్రపటం వద్ద సర్పంచ్ బుల్లిలక్ష్మి, ఉప సర్పంచ్ సరువునాయుడు నివాళులర్పించారు.

మాకవరపాలెం: గాంధీజీ ఆశయ సాధనకు అందరూ కృషి చేయాలని తహసీల్దార్ ప్రసాద్ అన్నారు. రెవెన్యూ కార్యాలయం వద్ద ఉన్న గాంధీజీ విగ్రహానికి తహసీల్దార్, బీజేపీ నేతలు, తామరంలో ఉన్న గాంధీ విగ్రహానికి వైఎస్సార్‌సీపీ నాయకుడు గొంతిన హరిబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. చెత్త సంపద కేంద్రాల వద్ద శ్రమదానంతో పరిసరాలను శుభ్రం చేశారు.

గాంధీ శాంతి మార్గాన్ని ఎంచుకోండి

చోడవరం రూరల్: సత్యం, అహింస మార్గాల ద్వారా మన దేశానికి స్వేచ్ఛా స్వాతంత్ర్యాలను అందించిన పూజ్య బాపూజీ స్ఫూర్తితో నేరాలకు క్షణికావేశాలకు దూరంగా ఉండాలని స్థానిక అదనపు జూనియర్ సివిల్ జడ్జి బి.సూర్యకళ ఖైదీలను కోరారు. బుధవారం మహాత్మాగాంధీ జయంతి సందర్భంగా ఆమె చోడవరం సబ్‌జైలును సందర్శించి, ఖైదీలు, సిబ్బందికి స్వీట్లు పంచిపెట్టారు. గాంధీ చిత్రపటాన్ని ఆవిష్కరించి ఘన నివాళులర్పించారు. అనంతరం ఖైదీలకు న్యాయ విజ్ఞాన సదస్సును నిర్వహించారు.

విశాఖ బీచ్ క్లీన్ చేసి గాంధీజీకి నివాళులు

చోడవరం రూరల్: విశాఖలో సముద్ర ఒడ్డు(బీచ్)న పేరుకుపోయిన చెత్తాచెదారాలని శుభ్రపరిచి స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు పూజ్య బాపూజీకి ఘన నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ పి.కిరణ్ కుమార్ నేతృత్వంలో కళాశాల ప్రాంగణంలోని గాంధీ విగ్రహానికి పుష్పమాల అలంకరించినివాళులర్పించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్లు వి.రత్నభారతి, డి.మాల్యాద్రి, బి.పిచ్చమ్మల ఆధ్వర్యంలో విశాఖకు బయలుదేరిన విద్యార్థులు బీచ్ శుభ్రతా కార్యక్రమంలో పాలుపంచుకున్నారు.

చీడికాడ : జేబీపురంలో గాంధీ జయంతిని బుధవారం నిర్వహించారు. చెత్త నుంచి సంపద కేంద్రంలో గాంధీ చిత్రపటానికి సర్పంచ్ గొల్లవిల్లి చిన్నమ్మలు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఆనంతరం గ్రామ సభ నిర్వహించారు. స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమంలో భాగంగా పరిసరాలు పరిశుభ్రం చేసారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ధర్మిశెట్టి స్వాతి కొండబాబు, మండల పార్టీ అధ్యక్షుడు గొల్లవిల్లి రాజుబాబు, పంచాయతీ కార్యదర్శి ముత్యాల చంద్రశేఖర్ పాల్గొన్నారు.

గొలుగొండ: మండలంలో ఏఎల్‌పురంలో సర్పంచ్ లోచల సుజాత ఆధ్వర్యంలో గాంధీ జయంతి వేడుకలు జరిపి ఘనంగా నివాళులర్పించారు. గొలుగొండలో భవన కార్మికులు ఆధ్వర్యంలో గాంధీజీకి నివాళులు అర్పించారు. మహాత్ముడి అడుగుజాడల్లో దేశ ప్రజలు నడవాలని కోరారు.

22 మద్యం దుకాణాలకు టెండర్లు

చోడవరం రూరల్ : స్థానిక ప్రొహిబిషన్ , ఎక్సైజ్ కార్యాలయం పరిధిలో 22 మద్యం దుకాణాల నిర్వహణకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు సీఐ కె.వి.పాపునాయుడు బుధవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. చోడవరం మండలంలో ఎనిమిది, కె.కోటపాడు మండలంలో ఐదు, దేవరాపల్లి మండలంలో నాలుగు, బుచ్చియ్యపేట మండలంలో ఐదు మద్యం షాపులను ప్రైవేటు వ్యక్తుల ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్టు తెలిపారు. ఈ షాపుల నిర్వహణకు ఈ నెల 9 వ తేదీ సాయంత్రం లోగా 21 సంవత్సరాలు నిండి, ధృవీకరణ, పాన్‌కార్డు కాపీలతోపాటు రూ.2 లక్షలు నాన్ రిఫండబుల్ డిపాజిట్‌తో డిస్ట్రిక్ట్ ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఆఫీసర్, లైసెన్సింగ్ అథారిటీ, అనకాపల్లి పేరున తీసిన బ్యాంకు డీడీతో కలిపి దరఖాస్తులను అందచేయాలని వివరించారు. ఈ నెల 11న అనకాపల్లిలోని ఉప్పల చలపతిరావు కల్యాణమండపంలో ఉదయం 8 గంటల నుంచి అనకాపల్లి జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో దరఖాస్తు దారుల వివరాలతో లాటరీ తీసి ఎంపికైన వారికి ఆయా దుకాణాలను కేటాయించడం జరుగుతుందని, ఇతర వివరాల కోసం తమ కార్యాలయంలో సంప్రదించాలని సీఐ కెవిపి నాయుడు కోరారు.

వంటర్లపాలెంలో శరన్నవరాత్రి ఉత్సవాలకు ఏర్పాట్లు

మాడుగుల రూరల్ : శ్రీ దేవి శరనవరాత్రి ఉత్సవాలు గురువారం నుంచి ఘనంగా గ్రామాల్లో ప్రారంభం కానున్నాయి. వంటర్లపాలెం తాచేరు నది పక్కన్న గల కనకదుర్గమ్మ ఆలయంలో గురువారం ఉదయం కలశ స్థాపన, ఘటాలు ఉరేగింపుతో ఉత్సవాలు ప్రారంభం అవుతాయని గురు భవానీ, ఆలయ కమిటీ చైర్మన్ దండి నర్సింగరావు బుధవారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12వ తేదీ వరకు ఆలయంలో కుంకుమ పూజలు, అభిషేకాలు, భవానీ భక్తుల ఆధ్వర్యంలో భజన కార్యక్రమం, చండీ హోమం నిర్వహిస్తామన్నారు.

కల్యాణ వేంకటేశ్వర ఆలయంలో అష్టలక్ష్మి పూజలు స్థానిక కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ప్రతిరోజు అష్టలక్ష్మి కుంకుమ పూజలు, భక్తులకు అన్నసమారాధన ఏర్పాటు చేస్తున్నట్టు ఆలయ కమిటీ అధ్యక్షుడు రాపేట రామకొండలరావు తెలిపారు. శివాలయంలో పార్వతీదేవికి ఉదయం, సాయంత్రం ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహిస్తామని ఆలయ ప్రధాన ఆర్చకుడు హేమాద్రిభట్ల సత్యనారాయణమూర్తి తెలిపారు.

సమస్యల పరిష్కారంలో చిత్తశుద్ధి చూపండి

మాడుగుల రూరల్: గ్రామాలల్లో నెలకొన్న సమస్యల పరిష్కారానికి అధికారులు చిత్తశుద్ధితో కృషి చేయాలని పలువురు నాయకులు కోరారు. కె.జె.పురం గ్రామ సచివాలయం వద్ద బుధవారం సర్పంచ్ జామి రమణబాబు అధ్యక్షతన జరిగిన గ్రామసభలో జల్ జీవన్ మిషన్, ఉపాధి హామీ పథకం పనులపై పలువురు సభ్యులు అధికారులను నిలదీశారు. జల్‌జీవన్ మిషన్ పథకం కోసం రోడ్లను తవ్వి వదిలేయడంతో అవి పూర్తి దెబ్బతిన్నాయని, వెంటనే రోడ్లు బాగు చేయాలని బీజేపీ నాయకులు మద్దాల రమణ తదితరులు కోరారు. ఉపాధి నిధులతో అవసరమైన చోట్ల పంట కాలువలు తవ్వకం, రోడ్ల కిరువైపులా జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని కోరారు. పంచాయతీ కార్యదర్శి పెంకి శివ ఆధ్వర్యంలో జరిగిన గ్రామ సభలో పారిశుధ్య కార్మికులను సత్కరించి జ్ఞాపికలు అందజేశారు. చెత్త నుంచి సంపద కేంద్రం వద్ద గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాపేట జోగినాయుడు, కర్రి నాగమణి, బాబ్జి, ఆదిబాబు, మళ్ల కన్నబాబు పాల్గొన్నారు.

స్వచ్ఛతా హీ సేవలో భాగస్వాములు కండి

- గాంధీ జయంతి సందర్భంగా గ్రామాల్లో అవగాహన ర్యాలీలు
- శ్రమదానంతో పారిశుధ్య పనులు
- పారిశుధ్య సిబ్బందికి సత్కారం


కె.కోటపాడులో పారిశుధ్య సిబ్బందితో కలసి పనుల్లో పాల్గొన్న ఎంపీడీవో సాంబశివరావు


రోలుగుంట : తహసీల్దార్ కార్యాలయం ఆవరణలో స్వచ్ఛతా కార్యక్రమంలో ఆర్ఐ రామ్మూర్తి తదితరులు

కె.కోటపాడు : పల్లెల పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఎంపీడీవో సాంబశివరావు అన్నారు. సెప్టెంబర్ 17 నుంచి నిర్వహిస్తున్న స్వచ్ఛతా హీ సేవా కార్యక్రమాల్లో భాగంగా గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణా పనులు బుధవారంతో ముగిసినట్టు ఆయన అన్నారు. కార్యక్రమం ముగింపు రోజు సందర్భంగా పంచాయతీ, పారిశుధ్య సిబ్బందితో కలిసి అవగాహన ర్యాలీని నిర్వహించారు. గ్రామంలో పారిశుధ్య సిబ్బందితో కలిసి చెత్తను తొలగించారు. ఎంపీడీవో సాంబశివరావు, పంచాయతీ కార్యదర్శి వి.ప్రసాద్ పాల్గొన్నారు.

మాడుగుల : మాడుగులలో ఎంపీపీ తాళ్లపు రెడ్డి వెంకటరాజారామ్ ఆధ్వర్యంలో బుధవారం స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం నిర్వహించారు. పాత బస్టాండ్ వద్ద అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని ప్రతిజ్ఞ చేయించారు. సర్పంచ్ కళావతి, మోదకొండమ్మ కమిటీ సభ్యుడు దేవరాపల్లి శ్రీనివాసరావు, కోఆప్షన్ మెంబరు షేక్‌ఉన్నీషా, ఇన్‌చార్జి ఎంపీడీవో గోపాల్, ఈవోపీఆర్‌డీ మీనాకుమారి, కార్యదర్శి నాయుడు పాల్గొన్నారు.

చోడవరం రూరల్ : విద్యార్థి దశ నుంచే గాంధీ శాంతి మార్గాన్ని ఎంచుకుని, గ్రామ స్వరాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ పాటుపడాలని గవరవరం జెడ్పీ ఉన్నత పాఠశాల, మండల ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు జి.జె.సుందర్ సింగ్, ఒ.రామచంద్ర పిలుపు నిచ్చారు. బుధవారం మండలంలోని పలు పాఠశాలల్లో మహాత్మా గాంధీ జయంతిని ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు స్వీట్లు పంచి గాంధీ సేవలను కొనియాడారు. గవరవరం ఉన్నత పాఠశాల పారిశుధ్య కార్మికులు సత్యవతి, కాంతమ్మ, నైట్ వాచ్‌మన్‌లను హెచ్ఎం సుందర్‌సింగ్, హెల్త్ అంబాసిడర్ సుహాసిని కృప సత్కరించారు.

చెత్తతో సంపద సృష్టి

గ్రామాల్లో పేరుకుపోయిన చెత్త ద్వారా సంపదను సృష్టించవచ్చని ఈఓపీఆర్‌ఆర్‌డీ చైతన్య తెలిపారు. బుధవారం గాంధీ జయంతి సందర్భంగా లక్కవరం గ్రామంలో తడి, పొడి చెత్త ద్వారా వర్మీ కంపోస్టు తయారీ కేంద్రాన్ని ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలు పరిశుభ్రంగా ఉంటే రోగాలు వ్యాప్తి చెందవని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడానికి నడుం బిగించాలని కోరారు. శీరంరెడ్డి వెంకటరమణ(శ్రీను), పంచాయతీ కార్యదర్శి గంగాధర్ పాల్గొన్నారు.

రోలుగుంట : స్థానిక తహసీల్దార్ కార్యాలయం వద్ద సిబ్బందితో కలసి ఆర్ఐ రామ్మూర్తి బుధవారం స్వచ్ఛతా హీ కార్యక్రమం నిర్వహించారు. ఆవరణలో ఉన్న వ్యర్థాలను, పిచ్చి మొక్కలను తొలగించారు. మొక్కలు నాటారు. ప్రతి ఒక్కరూ స్వచ్ఛతా కార్యక్రమాల్లో పాల్గొని పరిసరాల పరిశుభ్రతకు సహకరించాలని ఆర్ఐ కోరారు.

మినీ గోకులం షెడ్ల బిల్లులపై విచారణ

మాడుగుల: మహాత్మాగాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్మించిన మినీ గోకులం షెడ్లు బిల్లులు మంజూరులో జరిగిన జాప్యంపై బుధవారం డిప్యూటీ కమిషనర్, స్టేట్ మానిటర్ బృందం విచారణ చేపట్టింది. మాడుగులలో లబ్ధిదారులు నిర్మించిన షెడ్ల వద్ద వెళ్లి వారికి ఎంత బిల్లు పెండింగ్ ఉందో అడిగి తెలుసుకున్నారు. మండలంలో అన్ని మినీ గోకులం షెడ్లకు సంబంధించి విచారణ చేపడతామని, వివరాలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులు చెబుతున్నారు.


మాడుగులలో మినీ గోకులం షెడ్లు విచారణ చేపడుతున్న డిప్యూటీ కమిషనర్ విజిలెన్స్

ప్రతి రైతు పంట నమోదు చేయించుకోవాలి

దేవరాపల్లి : ప్రతి ఒక్క రైతు తప్పనిసరిగా పంటల నమోదు చేయించుకోవాలని మండల వ్యవసాయ విస్తరణ అధికారి ఎస్. కిరణ్‌కుమార్ అన్నారు. ఈ మేరకు పంటల నమోదుతో పాటు ఈకెవైసీ కార్యక్రమాన్ని బుధవారం విస్తృతంగా చేపట్టారు. పంటల నమోదు చేయించుకోవడం ద్వారా ప్రభుత్వ పథకాలు, రాయితీతో పాటు పలు ప్రయోజనాలు చేకూరుతాయన్నారు. ఇంకా మిగిలి ఉన్న రైతులు సమీప రైతు సేవా కేంద్రాలకు వెళ్లి వెంటనే ఈ క్రాప్ నమోదు, ఈకేవైసీ చేయించుకోవాలన్నారు. పంటల నమోదు పట్ల రైతులు నిర్లక్ష్యం వహించవద్దని సూచించారు.